www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

శుక్రవారం 7, జూన్ 2024 పేజీలు : 4

# పారిశుద్ధ్య పనులు చేపట్టాలి


- వర్షాకాలంలో ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి కాలువలను శుభ్రం చేసి వ్యర్థాలను తొలగించాలి
- ప్రతి మంగళవారం మరియు శుక్రవారం డ్రైడే పాటించాలి
- వేసవిలో తాగునీటి ఎద్దడి కలగకుండా అధికారులు తీసుకున్న చర్యలు అభినందనియం
- ఏదైనా సమస్య తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలి జిల్లా కలెక్టర్ డాక్టర్ : ప్రియాంక అల



వివరాలు 2లో

# రాజన్న ఆలయ అవినీతి సిబ్బందికి.. చెక్





- రాజన్న ఆలయం లో పనిచేసే ఉద్యోగులు శాశ్వతంగా ఇక్కడేనా వారికి బదిలీలు లేవా?
- స్వామివారి లడ్డు ప్రసాదం ధర ఎక్కువ... బరువు తక్కువ... భక్తుల మనోభావాలు దెబ్బతీస్తున్న ఆలయ అధికారులు.

దక్షిణకాశీగా ప్రసిద్ధి గాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలోని ఆయా విభాగాల్లో అక్రమాల పరంపర కొనసాగుతుందని గత కొద్దిరోజులుగా జోరుగా చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపధ్యంలోనే గత ప్రభుత్వ ఆదేశాలతో విజిలెన్స్ అధికారులు పలుమార్లు ఆలయంలోని ప్రధాన విభాగాలలో తనిఖీలు నిర్వహించి, పూర్తి నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు. అయితే నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవాల్సిన గత ప్రభుత్వ పెద్దలు అక్రమార్కులపై చర్యలు తీసుకోవడంలో మాత్రం విఫలమయ్యారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఇలాంటి తరుణంలో గత ప్రభుత్వం చేయలేని పనిని, వారు చేసిన తప్పిదాలను మరల చేయకుండా ఉండాలని, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో నూతనంగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతికి పాల్పడుతున్న అధికారులు, సిబ్బందిపై చర్యలు చేపట్టనుందని, ముఖ్యంగా ఆలయంలో పెద్ద ఎత్తున ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులను, సిబ్బందిని బదిలీ చేసేందుకు రంగం సిద్ధం చేసినట్టు తెలుస్తోంది. దీనికి తోడు భారీ ఎత్తున అవకతవకలకు పాల్పడి విజిలెన్స్ తనిఖీల్లో అడ్డంగా దొరికినప్పటికీ అప్పటి ప్రభుత్వ పెద్దల సహకారంతో బ్రతికిపోయిన అధికారులను, సిబ్బందిని వదిలేది లేదని, అలాంటి వారిని ప్రత్యేక కేటగిరీ కింద జత కట్టి, రాజన్న ఆలయం నుండి ఇతర ఆలయాల్లోకి బదిలీ చేయడం లేదంటే, విచారణలో గనక లెక్కకు మించి తప్పిదాలు చేసినట్లు గుర్తిస్తే అలాంటి వారిని సస్పెన్షన్ కు గురి చేసేందుకు రేవంత్ సర్కార్ ప్రణాళికలు రచిస్తున్నట్లు సమాచారం. ఇక ఇవన్నీ ఇలా ఉంటే రాజన్న ఆలయంలో కొంతమంది అధికారుల ఆగడాలకు అంతులేకుండా పోయిందని, గత ప్రభుత్వ పెద్దల అండదండలతో వారు విచ్చలవిడిగా విజిలెన్స్ దాడులను సైతం లెక్కచేయకుండా అవినీతికి పాల్పడ్డారని, ఈ క్రమంలోనే లెక్కకు మించి ఆస్తులు కూడగట్టుకున్నారని, అలాంటి వారిపై నూతన సర్కార్ ప్రత్యేక దృష్టి సారించిందని, అవసరమైతే పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడిన వారిపై అవినీతి నిరోధక శాఖ(ఎ.సి.బి)దాడులు సైతం జరిగే అవకాశం ఉందని స్థానికంగా పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది.

● రాజన్న సిరిసిల్ల /వేములవాడ, (అక్షరం న్యూస్)

2లో..

## బయోమెట్రిక్ విధానంలో

# గ్రూప్ -1 ప్రిలిమినరి

- ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్ ఫోన్లు అనుమతి లేదు...
- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్...

2లో



# చెప్పింది వినకుంటే ఉర్దూ ఘర్‌లో శుభకార్యం కష్టమేజి



- అంతా నేనే అంటున్న ఉర్ధూఘర్ ప్రయివేట్ గుమస్తా
- కమిటీ కి తెలియకుండా ఉర్ధూఘర్‌లో రియల్ ఎస్టేట్ వ్యాపారం
- కమిషన్ కక్కుర్తి కోసం బయటవ్యక్తులకు టెంట్ హౌస్, డెకరేషన్ పనులు

భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/అక్షరం న్యూస్: నిరూ పేద కుటుంబాల పిల్లల పెళ్ళి శుభకార్యాలకు అనువుగా, నామ మాత్రపు రుసుముతో జరిపించేందుకు ప్రభుత్వం నిర్మించిన ఉర్ధూఘర్ షాది ఖాన యొక్క నిర్వచనం ప్రశ్నార్థకంగా మారింది. ఇక్కడ పెళ్ళి తంతు జరిపించాలంటే నేటికీ కాస్ట్లీ నే. కొంత మంది ఉర్ధూఘర్ లో శుభకార్యాలకు వచ్చే వారిని

మిగతా2 లో..



## గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష కేంద్రాల వద్ద

# సెక్షన్ 144 అమలు

- నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు
- పోలీస్ కమిషనర్ సునీల్ దత్

2లో

# పారిశుధ్య పనులు చేపట్టాలి

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /జూన్.06 / అక్షరం న్యూస్:** రానున్న వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య పనులు చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ఆదేశించారు. జూన్ 12న పాఠశాలల ప్రారంభం నాటికి ప్రతి పాఠశాల పరిసరాలు, తరగతి గదులు,మరుగుదొడ్లు, మరియు తాగునీరు తదితర అన్ని సదుపాయాలు కల్పించాలని ఆమె తెలిపారు. వర్షాకాలంలో ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి కాలువలను శుభ్రం చేసి వ్యర్థాలను ఎప్పటికప్పుడు తీసివేయాలని ఆదేశించారు. రహదారుల పైకి వచ్చిన చెట్ల కొమ్మలను తొలగించాలని, పాత భవనాలు, ప్రహరీ గోడలు ఎక్కడ ఉన్నాయో గుర్తించాలని అధికారులకు ఆదేశించారు. శిథిలావస్థలో ఉన్న భవనాలను గుర్తించి ప్రజలకు అవగాహన కల్పించి ఖాళీ చేయు విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. క్లీన్ అండ్ గ్రీన్ అని కార్యక్రమం ద్వారా ప్రభుత్వ కార్యాలయాలు, పబ్లిక్ ప్రాంతాలు, వైకుంఠధామాలు మరియు పల్లె ప్రకృతి వనాలు లో పారిశుధ్య పనులు చేపట్టాలని, పిచ్చి మొక్కలను తీసివేయాలని, మండల ప్రత్యేక అధికారులు తమ పరిధిలోఏదైనా అపరిశుభ్రం కనపడినా,ఏదైనా సమస్య తలెత్తినా సంబంధిత అధికారుల ద్వారా సమస్యను వెంటనే పరిష్కరించాలని లేనిచో తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు.

**సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవగాహన కల్పించాలి**

జిల్లాలో రానున్న వర్షాకాలం లో వచ్చే సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పాటించాల్సిన జాగ్రత్తలు, తీసుకోవలసిన చర్యలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రతి మంగళవారం మరియు శుక్రవారం డ్రైడే నిర్వహించాలని, నీటి కుంటలు, పాత గృహాలు మరియు నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి బ్లీచింగ్ చేయాలని, డెంగ్యూ మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఎక్కువ వ్యాధులు నమోదయ్యే ప్రాంతాలను గుర్తించి, వ్యాధుల పట్ల ప్రజలలో అవగాహన కల్పించాలని, సురక్షితమైన తాగునీరు అందించాలని అధికారులను ఆదేశించారు, సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కొరకు జిల్లా కేంద్రంలో హెల్ప్ లైన్ 8688180344 ఇమాన్యుల్ నెంబర్ను ఏర్పాటు చేయటం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

**త్రాగునీటి ట్యాంకుల మూతలను అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలి**

జిల్లాలో వేసవి కాలంలో తాగునీటి ఎద్దటి కలకకుండా అధికారులు తీసుకున్న చర్యలు అభినందనీయమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ గ్రామపంచాయతీలో రిజిస్టర్ ను తప్పనిసరిగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. రిజిస్టర్లో క్లోరినేషన్ వివరాలు నీటి సరఫరా వివరాలు కచ్చితంగా నమోదు చేయాలని, మండల ప్రత్యేక అధికారులు రిజిస్టర్ను తనిఖీ చేయాలని ఆదేశించారు. త్రాగునీటి ట్యాంకుల మూతలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల అనుసారం మిషన్ భగీరథ నూతన యాప్ అందుబాటులోకి తేవడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటి వరకు మిషన్ భగీరథ కింద 2,30,000 మంచినీటి కనెక్షన్లు ఉన్నాయని, ,సరైన సమాచారం అందుబాటులో ఉంచటం కోసం ఈ యాప్ ద్వారా సోమవారం నుండి జిల్లాలో సర్వే నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ప్రతి గృహానికి కులాయి తప్పనిసరిగా ఉండాలి అనే ఉద్దేశంతో ఈ సర్వే నిర్వహించడం జరుగుతుందని, సర్వేలో నిర్దేశిత యాప్ ద్వారా ప్రతి ఇంటిలో ఉన్న కులాయి, వాటికి నీటి వచ్చే నీటి సరఫరా తదితర వివరాలను పొందుపరచడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రానున్న రెండు రోజుల్లో ఈ యాప్ వినియోగంపై అంగన్వాడీ కార్యకర్తలు పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి మండల ప్రత్యేక అధికారి తమ తనిఖీలు మరియు పరిశీలనలు తగు ఫోటోలతో నివేదికలు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ విద్యా చందన అన్ని మండలాల ప్రత్యేక అధికారులు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ అవినీతి సిబ్బందికి చెక్..

(మొదటి పేజీ తరువాయి)




ఏది ఏమైనా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాజన్న ఆలయంలో సమూల మార్పులు చోటుచేసుకుంటాయని, అవినీతి అధికారుల పని పట్టడంతో పాటు అభివృద్ధిలోను ఆలయం ముందుకు వెళ్తుందని రాజన్న భక్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. వేచి చూడాలి మరి ఏమి జరుగుతుందో...?

## కృష్ణ ప్రసాద్‌కు బెస్ట్ అవార్డు రావడం అభినందనీయం..



**ఖమ్మం/ వైరా జూన్ 6 (అక్షరంన్యూస్)**ఖమ్మం సర్కిల్ వైరా డివిజన్, వైరా సెక్షన్ లో లైన్ మెన్ గా పనిచేస్తున్న డిస్కమ్ కమిటీ మెంబర్, వైరా డివిజన్ నాయకులు కృష్ణ ప్రసాద్ కు బెస్ట్ వర్కర్ అవార్డు రావడం చాలా అభినందనీయమని కంపెనీ సిఎండి వరుణ్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన చేతుల మీదుగా అవార్డు తీసుకున్న సందర్భంగా వైరా లో శాలువా కప్పి సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇలాంటి సత్కారాలు ఎన్నో అందుకోవాలని ఆశిస్తూ కృష్ణ ప్రసాద్ కు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరామినేని విజయభాస్కర్, మోరంపూడి ప్రసాద్, నల్లమల.వీరభద్రరావు, కర్నాటి.హనుమంతరావు, పఠాన్ జానీ, ఉదారపు.పూర్ణ, కోటేశ్వరరావు, కృష్ణ, వినయ్ చౌదరి , రణధీర్, హరిబాబు పాల్గొన్నారు.

## నూతన చట్టాలపై సంపూర్ణ అవగాహన అవసరం

**- ఏసీపీ వెంకటేష్, సాంబరాజు**



**ఖమ్మం/ తల్లాడ జూన్ 6 (అక్షరంన్యూస్) :** నూతన చట్టాలపై పోలీసు సిబ్బంది సంపూర్ణ అవగాహన పెంచుకోవాలని ఏసీపీ వేంకటేశ్, సాంబరాజు అన్నారు. జూలై 1 నుంచి భారత ప్రభుత్వం నూతన నేర న్యాయ చట్టాలు %-%2023 అమలులోకి తేనున్న నేపథ్యంలో పలు కేసుల నమోదు, దర్యాప్తు, విచారణలో పాటించాల్సిన నూతన విధానాలపై సిబ్బందికి పూర్తి పరిజ్ఞానం ఉండాలన్నారు. ఇందులో భాగంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు పోలీసు సిబ్బందికి అవగాహన కల్పించేలా శిక్షణ కార్యక్రమాన్ని ఖమ్మం రూరల్ మండలంలోని ప్రియదర్శిని కాలేజ్ లో బ్యాచ్ ల వారిగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. భారత న్యాయ వ్యవస్థ ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నదనీ, అవసరాన్ని బట్టి ప్రజా భద్రత, సామాజిక న్యాయం కోసం ఎన్నో చట్టాల రూపకల్పన జరిగిందన్నారు. ఇప్పుడు అమలులోకి రానున్న నూతన చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యా అధినియం వంటి అంశాలతో శాంతిభద్రతల పరిరక్షణలో మైలురాయిగా నిలుస్తోందన్నారు. నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు, విధానాలు, విచారణ పద్ధతుల్లో మార్పు వస్తుందని, ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించేందుకు వీలు దొరుకుతుందన్నారు. ప్రతి ఒక్కొరూ నూతన అంశాలను నేర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సిఐ శ్రీధర్, ఎస్సైలు శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, గిరిధర్ రెడ్డి, ఖూషకుమార్ పాల్గొన్నారు.

## చెప్పింది వినకుంటే ఉర్దూ ఘర్‌లో శుభకార్యం కష్టమేజి

(మొదటి పేజీ తరువాయి)

దోచుకునేందుకె ఉన్నట్లు వ్యవహరించడం ఇప్పుడు యోజకవర్గ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. కొత్తగూడెం ఉర్దూఘర్ లో ఏదైనా శుభకార్యం జరుపుకోవాలంటే పేద ప్రజలకు ఇబ్బంది తప్పేలా లేవు. అసలు కమిటీకి సంబంధం లేని ఓ ప్రయివేట్ వ్యక్తి ..... ఉర్దూఘర్ కమిటీ చైర్మన్ కు సంబందించిన వ్యక్తిగత గుమస్తా కాబట్టి ఆయన చేస్తున్న ప్రతి పనిని మిగిలిన కమిటీ సభ్యులు పంటికింద కోపం దిగమింగుకుని భరిస్తున్నారు.

**షాడో ఉర్దూఘర్ చైర్మన్ గా హంగామా చేస్తున్న వ్యక్తి**

కమిషన్ ల కక్కుర్తి అంతా తాను చెప్పినట్టు నడుచుకోవాలన్నట్లు షాడో ఉర్దూఘర్ చైర్మన్ గా వ్యవహరిస్తు పాత కమిటీకి సంబందించిన కాంట్రాక్టర్ల వద్దే టెంట్ హౌస్, డెకరేషన్ ఆర్డర్ లు ఇవ్వాలని శు భాకార్యలకు వచ్చిన వారిని ప్రోత్సహిస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. గత ఉర్దూఘర్ పాలక కమిటీ బీఆర్ఎస్ పార్టీకి చెందినప్పటికి వారితో కమిషన్ మాట్లాడుకుని వారికి సంబందించిన టెంట్ హౌస్, డెకరేషన్ సామాగ్రిని ఉర్దూఘర్ లో ఉంచడం పట్ల పలువురు కమిటీ సభ్యులు ఆగ్రహంతో ఉన్నారు. ఉర్దూఘర్ కమిటీకి తెలియకుండా ఉర్దూఘర్ కార్యాలయంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం నిర్వహిస్తూ పైసా పెట్టుబడి లేకుండా ఉర్దూఘర్ ను రియల్ ఎస్టేట్ అడ్డగా మార్చిన ప్రయివేటు గుమస్తాపై పలువురు ముస్లిం పెద్దలు గుర్రుగా ఉన్నారు. చెప్పింది వినకుంటే ఫంక్షన్ కష్టమేనని, తాను చెప్పిన వారి వద్ద టెంట్ హౌస్, డెకరేషన్ సామాన్లు తీసుకోకుంటే ఆల్రెడీ బుకింగ్ లు ఉన్నాయంటూ మాట మారుస్తు వెయిటింగ్ లిస్ట్ లో ఉంచుతూ ఇబ్బంది పెడుతున్నాడని ఆరోపణలు ఉన్నాయి. అసలు కమిటీకి సంబంధం లేకుండా షాడో ఉర్దూఘర్ చైర్మన్ గా వ్యవహారిస్తూ... ప్రస్తుత కమిటీ సభ్యులకు కనీస విలువ ఇవ్వకుండా ఇష్టారాజ్యాంగంగా ప్రవర్తిస్తున్న వ్యక్తిని ఉర్దూఘర్ ప్రాంగణంలోకి రాకుండా చూసి ఉర్దూఘర్, షాదీఖానా పరువు నిలబెట్టాలని ముస్లిం పెద్దలు కోరుతున్నారు.

## బయోమెట్రిక్ విధానంలో గ్రూప్ -1 ప్రిలిమినరి పరీక్షలు

**మహబూబాబాద్ /గార్ల /జూన్ 6/అక్షరం న్యూస్:** గ్రూప్ 1 పరీక్ష సందేహాలను తెలుసుకొనుటకు టోల్ ఫ్రీ నెం.7995074803 ద్వారా నివృత్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు. టి.జి.పి.ఎస్.సి. గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షలపై అభ్యర్థులకు సూచనలు ఇచ్చారు. గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ను బయోమెట్రిక్ విధానంలో ఉంటుందని, ఓఎమ్ఆర్ విధానంలో ఈ నెల 9న ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించనున్న నేపథ్యంలో జిల్లాలోని గ్రూప్ 1 అభ్యర్థులు పాటించాల్సిన సూచనలను గురువారం జిల్లా కలెక్టర్ ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు.

పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్ పై మూడు నెలలలోపు దిగిన పాస్ పోర్ట్ సైజు ఫొటోను అతికించాలని ,పి.డబ్ల్యు .డి. అభ్యర్థులకు వారి హాల్ టికెట్ లో పేర్కొన్న విధంగా పరీక్ష రాసేందుకు ఎక్కువ సమయాన్ని కేటాయిస్తారని, పరీక్ష హాల్ లోకి వెళ్లే ముందు పరీక్ష కేంద్రం వద్ద హాల్ టికెట్ పై అభ్యర్థి ఫొటోను అతికించాలని, అదే విధంగా అభ్యర్థి పరీక్ష హాలులో ఇన్విజిలేటర్ సమక్షంలో హాల్ టికెట్ పై సంతకం చేయాలని, హాల్ టికెట్ తో పాటు చెల్లుబాటు అయ్యే ఫొటో గుర్తింపు కార్డు ఒరిజినల్ ను అభ్యర్థి వెంట తీసుకు రావాలని, ప్రభుత్వం జారీ చేసిన పాస్‌పోర్ట్, పాన్ కార్డ్, ఓటర్ ఐడీ, ఆధార్ కార్డ్, ప్రభుత్వ ఉద్యోగి అయితే ఐడీ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ వీటిల్లో ఏదైనా ఒకటి పరీక్ష కేంద్రం వద్ద సిబ్బందికి చూపించాలని తెలిపారు.

అభ్యర్థులు హాల్ టికెట్ డౌన్ లోడ్ చేసుకునే సమయంలో వారి వివరాలు అన్ని పూర్తిగా, స్పష్టంగా ఉన్నాయో,లేవో చూసుకోవాలని అన్నారు. డౌన్‌లోడ్ చేసిన హాల్ టిక్కెట్‌లో ఫోటో సరిగా లేకపోతే, అభ్యర్థి మూడు (3) పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు తప్పనిసరిగా చివరిగా విద్యా అభ్యాసం చేసిన సంస్థ యొక్క ప్రిన్సిపాల్/ గెజిటెడ్ అధికారి చేత ధృవీకరించబడిన ఒక అండర్‌టేకింగ్ (%షష్.ంజూంఎ.ౖశీజ.ఱఅ%) వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న ఫార్మెట్ తో పాటుగా తీసుకురావాలని, అన్నారు.

అభ్యర్థులు పరీక్షకు కనీసం ఒకరోజు ముందుగా పరీక్షా కేంద్రాన్ని సందర్శించి, పరీక్షా కేంద్రం యొక్క ఖచ్చితమైన అడ్రస్ తెలుసుకోవాలని సూచించారు. పరిక్షా కేంద్రం గేట్ మూసివేయడానికి ఒక గంట ముందు అభ్యర్థి పరీక్షా కేంద్రంలో రిపోర్టు చేయాలని, అభ్యర్థులను ఉదయం 9:00 గంటల నుంచి పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారని, పరీక్షా కేంద్రం గేటు ఉదయం 10:00 గంటలకు మూసివేయబడుతుందని మరియు పరీక్షా కేంద్రం మూసివేసిన తర్వాత అభ్యర్థులెవరూ పరీక్షా కేంద్రంలోకి అనుమతి లేదని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఈ పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్ ను పరీక్ష ముగిసి, ఫలితాల వెల్లడి వరకు జాగ్రత్తగా ఉంచికోవాలని అన్నారు. ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లు, వాచ్ లు తదితర వస్తువులు వెంబడి తీసుకు రాకూడదని పేర్కొన్నారు.

## గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 144 అమలు

**ఖమ్మం/తల్లాడ జూన్ 6 (అక్షరంన్యూస్):** ఖమ్మం కమిషనరేట్ పరిధిలో జూన్ 9 న జరిగే గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షల నేపథ్యంలో అయా పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 144 అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు .

జూన్ 9వ తేదిన 52 పరీక్షా కేంద్రాలలో నిర్వహించే గ్రూప్- 1 ప్రిలిమినరీ పరీక్షల సందర్భంగా ఉదయం 6:00 గంటల నుంచి సాయంత్రం 6:00 వరకు అంక్షాలు అమలులో ఉంటాయని, పరీక్ష కేంద్రాలకు 500 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని, ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు ముసివేయాలని సూచించారు.

ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.దఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు.

అదేవిధంగా పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమీషనర్ తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు.

ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు సంబంధిత నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## మహాదేవ స్వామి ఆలయంలో అన్న వితరణ, ప్రత్యేక పూజలు

**- ఆలయ కమిటీ చైర్మన్ కూరెళ్ళ ఉపేందర్ గుప్తా**



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) జూన్6:** అమావాస్య పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలోని శ్రీ మహాదేవ స్వామి దేవాలయంలో శివుడికి గణపతికి ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు అర్చనలు చేశారు ఆలయ ప్రధాన పూజారి పిండి పోలు శ్రీనివాస్ శర్మ. ఆలయ కమిటీ చైర్మన్ కూరెళ్ల పెద్ద ఉపేందర్ గుప్త రేణుక దంపతుల ఆధ్వర్యంలో ఆలయంలో పూజలు నిర్వహించారు, గోలి శంకరయ్య లక్ష్మి జ్ఞాపకార్థం వారి కుమారుడు గోలి వీరన్న రజిత అల్లుళ్ళు అంజయ్య వీరమని కూరేళ్ల ఉపేందర్ రేణుక దంపతుల ఆధ్వర్యంలో ప్రజలకు భక్తులకు అన్నదానం మరియు ఈరోజు స్వీట్ దాత గందె బుచ్చయ్య విజయలక్ష్మి లజ్ఞాపకార్థం వారి కుమారుడు గందె మంజుల శ్రవణ్ కుమార్ నిర్వహించారు ఈ సందర్భంగాఆలయ చైర్మన్ ఉపేందర్ మాట్లాడుతూ ప్రతినెల అమావాస్య రోజున ఆలయంలో పూజలు అర్చనలు అభిషేకాలు అన్నదానంనిర్వహించడం జరుగుతుందని, రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేశానని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో అంబాటి రాంబాబు నేత ప్రముఖ జర్నలిస్ట్ కృష్ణమూర్తి నేత వేద కుమార్ వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఉత్సాహంగా "బడిబాట" కార్యక్రమం



**హనుమకొండ/భీమదేవరపల్లి/జూన్ 06(అక్షరం న్యూస్):** జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు గురువారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని ఇంటింటికీ తిరుగుతూ అన్ని వసతులు కలిగిన ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చేర్పించాలని కరపత్రాలు పంచుతూ విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పత్తి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ మన ఊరు - మన బడి ద్వార పాఠశాలలో వచ్చిన మార్పు, ఆహ్లాదకర వాతావరణం గురించి తల్లిదండ్రులకు వివరించారు. ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం ద్వారానే మంచి విద్యా అందుతుందన్నారు. ప్రతీ ఒక్కరు తమ పిల్లలను గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజప్రభ, పద్మ, విజయభాస్కర్, రామచంద్రమూర్తి, మాజీ ఎస్ఎంసి చైర్మన్ నడిగోటి నరేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంపీ బలరాం నాయక్‌ను కలిసిన అడపా అనిల్ చౌదరి

**ఖమ్మం/ తల్లాడ జూన్ 6 (అక్షరంన్యూస్):** మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ ని తల్లాడ మండల యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు అడపా అనిల్ చౌదరి గురువారం కలిశారు. మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ నున్న రామకృష్ణతో పాటు ఆయన ఎంపీనిగ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీగా ఉమ్మడి జిల్లాను అభివృద్ధి చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట నున్నా యువసేన కమిటీ సభ్యులు ఉన్నారు.



# రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నియమాలు పాటించాలి

**- ఆటోడ్రైవర్లకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించిన ట్రాఫిక్ ఎస్సై : కె. నరేష్**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జూన్.06/ అక్షరం న్యూస్:** రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కార్యక్రమాలు ప్రధానమని కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్సై నరేష్ సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ , కొత్తగూడెం డిఎస్పీ అబ్దుల్ రహమాన్ ఆదేశాల మేరకు కొత్తగూడెం ఎస్సై కే.నరేష్ ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం చేపట్టారు. కొత్తగూడెం ట్రాఫిక్ ఎసై నరేష్ తన సిబ్బందితో కలిసి గురువారం స్థానిక బస్టాండ్ సెంటర్ లో ఆటో డ్రైవర్లను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ అవగాహణ కార్యక్రమాలే ప్రధానమని, ప్రతీ ఒక్కరు లైసెన్స్ తీసుకోవాలని, రోడ్డు ప్రమాదాల నుండి దూరంగా ఉండాలని అన్నారు. ఆటో డ్రైవర్ లు సమాజానికి ఆదర్శంగా ఉండాలని, చట్టాలను గౌరవించి వాటిని పాటించి, నలుగురికి ఆదర్శంగా ఉండాలన్నారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పకుండా అనుసరించాలని పరిమితికి మించి ఆటోలో ఎక్కించుకోకూడదని, అతి వేగం అనేక అనర్ధాలకు దారితీస్తుందని క్షుణ్ణంగా తెలిపారు. అందరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించే విధంగా చూడాలని, త్వరలో పాఠశాలలు, కాలేజిలు ప్రారంభమవనున్న నేపథ్యంలో అందరు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన, లైసెన్స్, బ్యాడ్జ్ కలిగి ఉండాలన్నారు.

# పాలకులను నిలదీసేలా యువత ఉండాలి...

**- మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య**



**ఖమ్మం/తల్లాడ జూన్ 6 (అక్షరంన్యూస్):** యువత అంటే పాలకులను ప్రశ్నించే వాళ్ళుగా ఉండాలే గానీ, బానిసలుగా ఉండొద్దని మాజీ ఎం.ఎల్.ఎ గుమ్మడి నరసయ్య పిలుపునిచ్చారు. గురువారం కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామం శ్రీలక్ష్మి ఫంక్షన్ హాల్ లో ప్రగతిశీల యువజన సంఘం (పి.వై.ఎల్) జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు జరిగాయి. తొలుత సంఘం బిగిపిడికిలి జెండాను అధ్యక్షులు ప్రేమ్ సింగ్ ఆవిష్కరణ చేయగా, సంఘం కార్యదర్శి ఎన్ వి రాకేష్ అమరులకు సంతాపం ప్రవేశ పెట్టగా, రెండు నిమిషాలు నివాళి అర్పించారు. సభలో గుమ్మడి నరసయ్య ప్రారంభ ఉపన్యాసం చేశారు. రాజకీయాలు కులం, మతం చుట్టూ తిప్పుతూ, యువతకి ఉపాధి అవకాశాలు మరిశారన్నారు. 2013 లో 2.1 శాతం ఉన్న నిరుద్యోగం 8.1 శాతంకి పెరిగిందన్నారు. జిల్లాలో అనేక ఖనిజ సంపదలు ఉన్నా, యువతకి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించలేదని అన్నారు. ప్రజా ప్రతినిదులు అంటే ఇపుడు అర్థం మారిందని, దోచుకోవడం, భూతులు మాట్లాడటమే రాజకీయం అయిందన్నారు. ఈ పరిస్థితిని యువత మార్చాలని పిలుపునిచ్చారు. అనంతరం పి.వై.ఎల్ రాష్ట్ర అధ్యక్షులు కె.ఎస్ ప్రదీప్ " యువత - కర్తవ్యాలు" అంశాన్ని బోధించారు. దేశంలో రాష్ట్రంలో నిరుద్యోగం నివురు గప్పిన నిప్పులా మారిందన్నారు. యువత దిన దిన గండం నూరేళ్ళ ఆయుష్ లా మారిందన్నారు. ఉద్యోగాల భర్తీకి క్యాలెండర్ ఏ ప్ర విడుదల చేయట్లేదని అన్నారు. ఉద్యోగ ఉపాధి కోసం యువత పోరాడాలన్నారు. అనంతరం జీవ పరిణామం క్లాస్ ను పి.వై.ఎల్ మాజీ కార్యదర్శి సి.వై పుల్లయ్య బోధించారు. ముగింపు ఉపన్యాసం మాస్ లైన్ పార్టీ జిల్లా సెక్రటేరియట్ సభ్యులు కామ్రేడ్ ఆవుల అశోక్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి టి.ఝాన్సీ పి వై ఎల్ సహాయ కార్యదర్శి భరత్ మోహన్ రెడ్డి ఉపాధ్యక్షులు మందా సురేష్ కోశాధికారి సంఘం అరుణ్ కుమార్ సంఘ నాయకులు కామేష్ చందు మామిడాల వెంకటేశు పరికపెల్లి మధు సంపత్ రవీందర్ శివలాల్ చల్లా రాజు కనకరాజు సక్రాం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీనియర్ పాత్రికేయుడు రఫీక్ జన్మదిన వేడుకలు





**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జూన్ - 06 (అక్షరం న్యూస్):** వేములవాడ. పట్టణంలో గురువారం టియుడబ్ల్యూ హెచ్- 143 వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు, సీనియర్ పాత్రికేయుడు మహమ్మద్ రఫీక్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహమ్మద్ రఫీక్ తో కేక్ కట్ చేయించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అంతరం మహమ్మద్ రఫిక్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఇలాంటి పుట్టిన రోజులు రఫిక్ మరెన్నో జరుపు కోవాలని, నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. తన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన జర్నలిస్టులందరికీ రఫిక్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ 06వేడుకల్లో పాత్రికేయులు కొల్లూరి శ్రీనివాస్, జుట్టు మల్లేశం, కోడం కనుకయ్య, తాటిపల్లి నర్సింహా స్వామి, జక్కుల మహేష్, వెంకన్న, చందనం ప్రవీణ్ లు ఉన్నారు.

# చరితార్థుడు చంద్ర రాజేశ్వరరావు

**- సిపిఐ నేత బాగం**

**ఖమ్మం/ తల్లాడ జూన్ 6 (అక్షరంన్యూస్):** ఖమ్మం : భారత కమ్యూనిస్టు పార్టీ అగ్రనేత చంద్ర రాజేశ్వరరావు (సిఆర్) చరితార్థుడని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు పేర్కొన్నారు. తుదిశ్వాస వరకు పేదల అభ్యున్నతి కోసం కృషి చేశాడని కమ్యూనిస్టు పార్టీ -విస్తరణలో ప్రముఖ పాత్ర పోషించాడని ఆయన తెలిపారు. చంద్ర రాజేశ్వరరావు 111వ జయంతిని పురస్కరించుకుని గురువారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో వీరోచిత పాత్ర పోషించిన సిఆర్ ఉద్యమ చీలిక సమయంలో సేపిఐకి దన్నుగా నిలిచారని జాతీయ కార్యదర్శిగా సుదీర్ఘ కాలం పని చేశారన్నారు. దేశ వ్యాప్తంగా పేద ప్రజలకు భూమి -దక్కాలని చారిత్రాత్మక భూ పోరాటాలకు ఆయన నాయకత్వం వహించారని హేమంతరావు తెలిపారు. పాలకులు ఎవరైనా ప్రజల పక్షాన పోరాటాలు నడిపిన చరిత్ర చంద్ర రాజేశ్వరరావు ది అన్నారు. నిస్వార్థపరుడిగా



ఖ్యాతిగడించారని, అంకిత భావం కలిగిన కమ్యూనిస్టుగా పేరొందారని ఆయన ఆశయ సాధనకు పునరంకితం కావాలన్నారు. దేశం ఒక సంక్లిష్ట స్థితిని -ఎదుర్కొంటుందని తెలిపిన హేమంతరావు దేశ ప్రజలు మరోసారి మత రాజకీయాలను తిరస్కరించారని ఆయన తెలిపారు. అయినా మోడీ, అమితా లాంటి విధ్వంస నాయకులకు తగు సమాధానం చెప్పే రీతిలో ప్రజా పోరాటాల నిర్మాణం జరగాలని హేమంతరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, యర్రా బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, మేకల శ్రీనివాసరావు, రావి శివరామకృష్ణ, వివిధ ప్రజా సంఘాల నాయకులు గాదె లక్ష్మి నారాయణ, తాటి నిర్మల, పగిడిపల్లి ఏసు, ఇటికాల రామకృష్ణ, మేకల రవి తదితరులు పాల్గొన్నారు.

# యావదాస్తిని పేదలకు పంపిణీ చేసిన మహానీయుడు చంద్ర

**- సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం ఆధ్వర్యంలో ఘనంగా సిఆర్ 110వ జయంతి**

**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ జూన్.06 /అక్షరం న్యూస్:** జమీందారి కుటుంబంలో జన్మించి కమ్యూనిస్టు ఉద్యమాలకు ఆకర్షితుడై తన యావదాస్తిని పేదలకు పంపిణీ చేసిన మహానీయుడ చంద్ర రాజేశ్వర్రావు అని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం కొనియాడారు. సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి చంద్ర రాజేశ్వర్రావు 110వ జయంతిని గురువారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో ఘనంగా నిర్వహించారు. తొలుత సిఆర్ చిత్ర పఠానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ దేశంలో భూ పోరాటాలకు శ్రీకారం చుట్టి నిరుపేదల జీవనోపాది కల్పించిన చంద్ర రాజేశ్వరరావు చిరస్మరణీయుడని, పేదలకు భూమి దక్కితనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని విశ్వసించిన సిఆర్ దేశవ్యాప్త భూపోరాటాలకు నాందిపలికాడన్నారు. మహిళలపై దాడులు, అరాచకాలను అరికట్టేందుకే,




ఉద్యమాలను అనిచివేతను పూనుకుంటున్న ప్రభుత్వాలకు అడ్డుకట్ట వేసేందుకు ఉద్యమాల్లో పాల్గొనే ప్రజలకు రక్షణ కల్పించేందుకే ఆరు దశాబ్దాల క్రితమే జనసేవాదళ్లను ఏర్పాటు చేసిన ముందు చూపు ఉన్న మహానేత అని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో పయనించి ప్రజా ఉద్యమాలకు నిర్మించడమే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. రోజురోజుకు పెరుగుతున్న అంతరాలు, మనోన్మాదం దేశానికి ప్రమాదకరంగా మారాయన్నారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడిన నాటి నేతలను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షుడు వీసంశెట్టి విశ్వేశ్వరరావు, కాసర్ల రామారావు, ఏస్కె. లాల్ పాషా, జకరయ్య, గుండాల సృజన, సత్యనారయణ, జోగయ్య, శ్రీను, రమేష్, తదతరులు పాల్గొన్నారు.

# నున్నా రామకృష్ణను అభినందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..





**ఖమ్మం/ తల్లాడ జూన్ 6 (అక్షరంన్యూస్):** ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ నున్న రామకృష్ణను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. గురువారం హైదరాబాదులో సీఎంను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించారు. ఉమ్మడి మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో ఇన్చార్జిగా వ్యవహరించి ఎంపీ గెలుపు కీలక పాత్ర పోషించిన రామకృష్ణను ముఖ్యమంత్రి అభినందించారు. పార్టీ గెలుపులో సహకారం అందించి కృషి చేసినందుకు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బలరాం నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నీట్ ఫలితాల్లో 720 మార్కులకు 527 మార్కులు సాధించిన అన్వర్ పాషాకు ఘన సన్మానం...



**ఖమ్మం/ వైరా జూన్ 6 (అక్షరంన్యూస్):** వైరా మున్సిపాలిటీ 7 వ వార్డ్ బ్రహ్మణపల్లి కి చెందిన షైక్ మదార్ కుమారుడు షైక్ అన్వర్ పాషా నీట్ ఫలితాల్లో 720 మార్కులకు 527 మార్కులు సాధించిన సందర్భంగా గురువారం వార్డ్ కౌన్సిలర్ పణితి ఉష , పణితి సైదులు అన్వర్ పాషా కు స్వీట్లు తినిపించి, శాలువా కప్పి సన్మానం చేశారు. అదేవిధంగా అన్వర్ పాషాకు పణితి సైదులు 10,000 ఆర్థిక సహాయం చేసి, తమ గొప్ప మనసును చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో పోటు మధు, చెరుకూరు శీను, ఉదారపు జనార్ధన్, చిరుమామిళ నరసింహారావు, మల్లూరి వెంకటేశ్వర్లు,చిట్టోజు నాగేశ్వరావు, షేక్ మస్తాన్,షేక్ అక్బర్, పణితి అబ్బాస్, కంద్రా శ్రీను, అశోక్,పాణితి నాగార్జున్, పణితి పుల్లయ్య, పాషా,సాలె రవి, అనుమోలు సైదులు, పణితి వంశీ పాల్గొన్నారు.

## హత్నూర పోలీస్ స్టేషన్ పరిధిలో మై ఆటో సేఫ్ స్టిక్కర్స్ పంపిణీ...



**మెదక్, బ్యూరో, హత్నూర, జూన్, 06,( అక్షరం న్యూస్):** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని సంగారెడ్డి జిల్లా ఎస్పీ ఆదేశానుసారం హత్నూర మండల పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఆటోలకు మై ఆటో సేఫ్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిన్నారం సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధీర్ కుమార్ హత్నూర మండల ఎస్సై సుభాష్ సిబ్బంది పాల్గొని మండలంలో గల 70 ఆటోలకు స్టిక్కర్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో జిన్నారం సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధీర్ కుమార్ హత్నూర ఎస్సై సుభాష్ మాట్లాడుతూ ఆటోల ప్రయాణించే ప్రయాణికులకు ఎలాంటి సందేహాలు లేకుండా సురక్షితంగా వారి గ్రామాలకు చేరే విధంగా ప్రయాణం సాగాలని ఎట్లా సాగాలి అని తగు సూచనలు ఇస్తూ ఆటో డ్రైవర్లకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆటో డ్రైవర్ ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## సాక్షి విలేకరి సంజీవ్ కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కొత్వాల

**భద్రాద్రి జిల్లా /పాల్వంచ/ జూన్.06/ అక్షరం న్యూస్:** పాల్వంచ సాక్షి (టౌన్) విలేకరి రుద్రారపు సంజీవ్ కుమార్ జన్మదినం సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు శుభకాంక్షలు తెలిపారు. గురువారం పట్టణ పరిధి గోవర్ధన గిరి కాలనీలోని సంజీవ్ నివాసంలో కొత్వాల ఆయనను శాలువాతో సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, కాంగ్రెస్ నాయకులు దారా చిరంజీవి, పైడిపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

